Tholi Aksharam.com

# తొలి అక్షరం

చైర్మెన్ & డైరెక్టర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక - 221 పేజీలు - 6 బుధవారం 03 జూలై 2024

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## టీజీఎస్ఆర్టీసీలో 3035 కొలువులు

- భర్తీకి అనుమతి ఇచ్చిన ప్రభుత్వం
- మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
- కొత్త రక్తంతో ఆర్టీసీని మరింతగా బలోపేతం చేస్తామని వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై2:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ)లో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషాలిస్ట్) కొలువులు ఉన్నాయి.ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. ఈ కొత్త రక్తంతో రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా బలోపేతం చేస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.



## పదవులు లేకుండా నాలుగు రోజులు ఉండలేరా..: కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై2:** ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో ఈరోజు (మంగళవారం) బీఆర్ఎస్ పార్టీ జెడ్పీ చైర్మన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అత్యున్నత పదవులు అనుభవించి ఇప్పుడు పార్టీని వీడుతున్న నేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పదవులు లేకుండా నాలుగు రోజులు ఉండలేరా? పార్టీని వీడుతున్న వారిని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలోని జెడ్పీ చైర్మన్‌లందరూ రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని కేసీఆర్ అన్నారు. పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మీరందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేసేవారే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతా సజావుగా సాగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు, తాగునీరు, శాంతి భద్రతల సమస్యలు వచ్చాయని విమర్శించారు. మతపరమైన అల్లర్లు చెలరేగడం కూడా బాధాకరం అని అన్నారు. అప్పుడు ఉన్న అధికారులు ఇప్పుడు ఉన్నారు. అయినా శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తోందో ఆలోచించాలి. గత ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిందన్నారు. పార్టీ నాయకులను సృష్టిస్తుంది కానీ నాయకులు పార్టీని సృష్టించరు అని అన్నారు. మంచి యువ నాయకత్వాన్ని తయారు చేస్తున్నామని కేసీఆర్ అన్నారు.



## వినూత్నంగా ఆలోచించండి.. రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

### సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై2:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో సమావేమయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమీక్షలో పాల్గొన్నారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో అయిదు గ్యారంటీలను అమలు చేసిందని సీఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయని, ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు.

#### తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు.

#### వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన..

ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాదాన్యమివ్వాలని సీఎం చెప్పారు. వేళాపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రేటేరియట్లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు.


#### నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష

నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, తమ అనుభవంతో సుపరిపాలన విధానాలు అమలు చేయాలని సూచించారు.విధిగా కలెక్టర్లు కూడా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి సీఎస్ను ఆదేశించారు. ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను అప్పుడప్పుడు విజిట్ చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటనలన్నింటా అధికారులు సత్వరమే స్పందించాలని కోరారు. అన్ని శాఖల్లో మెరుగైన విధానాలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం గుర్తు చేశారు.వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పని తీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సీఎం అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు.

#### త్వరలోనే సీఎం జిల్లాల పర్యటనలు..

త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు.త్వరలోనే తన జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని చెప్పారు.

## కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం: కెటిఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై2:** తెలంగాణ ప్రజల కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం ప్రాజెక్టు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. మంగళవారం ఆయన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ తెర్లై పోతే సంకలు గుద్దుకుందామని చూసిన వంకరబుద్ధిగాళ్లకు ఈర్ష్య అసూయ పుట్టించి, కన్నుకుట్టించిన మా వరప్రదాయిని కాళేశ్వరం అని ప్రశంసించారు. తలాపున గోదారి గలగల పారుతున్న తనువంతా ఎడారై ఎండిన శాపానికి విమోచనం కాళేశ్వరం, సముద్ర మట్టానికి ఎత్తున ఉన్న మా చేను చెలకలు నదీ జలాలతో తడవాలంటే ఎత్తిపోతలే శరణ్యమని, దగాపడ్డ నేల దశాబ్దాలుగా జరిపిన గోదారి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వరం అని కెటిఆర్ తెలియజేశారు.శిథిల శివాలయంగా పాడుబడిపోయిన శ్రీరామ్ సాగర్ కు పునరుజ్జీవమిచ్చిన పుణ్య వరం కాళేశ్వరం, నీళ్లు రాక..ఒట్టిపోయిన నిజాంసాగర్ కు నిండుకుండలా మార్చే అండ దండ కాళేశ్వరం, మండుటెండల్లో చెరువులను మత్తళ్లు దూకించిన మహాత్యం కాళేశ్వరం, మా తపనకు..ఆలోచనకు ..అన్వేషణకు జలదౌత్యానికి నిదర్శనం కాళేశ్వరం అని కొనియాడారు. కాళేశ్వరం అంటే ఒక్క బరాజ్ కాదని తెలియని కాంగెస్ వారి అజ్ఞానం, ఎక్కడో ఒక లోపం తలెత్తడం సహజం సరిదిద్దుకోగలమని, రాజకీయ కుళ్ళు కుతంత్రాలను దిష్టి చూపులను తట్టుకోగలమని, మీ ఏడుపే మా ఎదుగుదల అని కెటిఆర్ తెలిపారు.

## నీట్‌పై లోక్‌సభలో చర్చ పెట్టండి: ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై2:** నీట్ వివాదంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌కు సంబంధించిన అంశంపై చర్చించడానికి ప్రతిపక్షం చేసిన అభ్యర్థనను జూన్ 28న, సోమవారం కూడా పార్లమెంట్ ఉభయ సభలలో తిరస్కరించారని ఆయన తెలిపారు.ఈ అంశాన్ని ప్రభుత్వంతో చర్చిస్తానని లోక్‌సభ స్పీకర్ ప్రతిపక్షానికి హామీ ఇచ్చారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశానికి నిర్మాణాత్మక పరిష్కారాన్ని కనుగొనడానికి చర్చించాలన్నదే తన లక్షమని ఆయన చెప్పారు. నీట్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని తాను అభ్యర్థించడానికే తాను ఈ లేఖ రాస్తున్నానని రాహుల్ తెలిపారు.దేశవ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల సంక్షేమంపైనే తమ ఆందోళనంతానని ఆయన పేర్కొన్నారు. ఇతర పరీక్షలను వాయిదా వేయడం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్‌ను మార్చడం వంటి ప్రభుత్వ చర్యలు మ కేంద్రీకృత పరీక్ష విధానంలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని రాహుల్ పేర్కొన్నారు.

## హన్మకొండ బిఆర్ఎస్ కార్యాలయానికి నోటీసులు


GREATER WARANGAL MUNICIPAL CORPORATION
KAZIPET CIRCLE - II

Roc No E-285476/GWMC/ACP-III/W.No 30/2024 Dated: 25-06-2024

NOTICE U/S 254 OF TELANGANA MUNICIPALITIES ACT 2019

Sub: Greater Warangal Municipal Corporation –Town Planning Section – Kazipet Circle – II – Letter received from the RDO, Hanumakonda – Representation of Sri Naini Rajender, Hon'ble MLA, Warangal (West) to the District Collector, Hanumakonda - To submit the building Permission copies and land allotment copies of TRS party office building in Sy No 1066 of Hanumakonda, Balasamudram called for Verification –Notice under section 254 of Telangana Municipalities Act-2019 – Issued – Req - Reg.

Ref: Letter, dt: 21/06/2024 from the Revenue Divisional Officer Hanumakonda.

*****

With reference to the subject cited, Letter received from the RDO, Hanumakonda stating that Sri Naini Rajender, Hon'ble MLA, Warangal (West) has filed a representation to the District Collector, Hanumakonda with a request to cancel the allotment made in Govt land to an extent of Ac1.00 Gts in Sy No.1066 of Hanumakonda Village and Mandal for construction of TRS party office building and allot alternate land for TRS Party Office building and to allot alternate land for TRS party office building. In view of the said representations, to submit the building permission copies and land allotment copies for verification.

Therefore, you are hereby directed to submit the building permission copies and land allotment copies of BRS Party Office building which is located in Sy No 1066 of Hanumakonda, Balasamudram for verification u/s 254 of Telangana state Municipalities Act 2019 within ( 3 ) days from date of receipt of this notice,for verification and taking further action, failing which further action will be taken under the provisions of the Telangana Municipalities Act 2019.

Dy. Commissioner
Kazipet Circle II
Greater Warangal Municipal Corporation

To
The President,
BRS party, Hanumakonda District
Sy No 1066, Hanumakonda(V&M)

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, జూలై 2 :** హన్మ కొండ బిఆర్ఎస్ కార్యాలయానికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలు అందించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మూడు రోజులలో అనుమతి పత్రాలు అందించకుంటే మున్సిప ల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

## నోకియా మేనేజ్మెంట్ బృందం ముఖ్యమంత్రితో భేటీ...



**తొలి అక్షరం/హైదారాబాద్, జులై 2:** మంగళవారము నోకియా ఎంటర్ప్రైజెస్ మేనేజ్మెంట్ హెడ్ మార్టీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయింది. సచివాలయంలో జరిగిన ఈ భేటీలో నోకియా గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ వెంకట్ ఎస్ నారాయణయ్య, సేల్స్ గ్లోబల్ హెడ్ మయాంక్ భాటియా, ఎంటర్ప్రైజ్ సొల్యూషన్స్ ఇండియా సేల్స్ మేనేజర్ రాకేష్, క్వాడ్జెన్ చైర్మన్ సీఎస్ రావు, యూఎస్ఎం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పద్మజ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ మహమ్మద్ యాకుబ్కు ఎస్సైగా ప్రమోషన్






**తొలి అక్షరం/పరకాల, జూలై 2:**గత కొన్ని ఏళ్లుగా పరకాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఎస్ ఐ మహమ్మద్ యాకుబ్ ను ఎస్సైగా ప్రమోట్ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎస్ఐ నుండి భద్రాది కొత్తగూడెంకు ఎస్సై గా ప్రమోట్ అయి వెళ్తున్న మహమ్మద్ యాకుబ్ ను పరకాల ఏసిపి కిషోర్ కుమార్ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నాటు సారాయి కేంద్రాలపై దాడులు



**తొలి అక్షరం/పరకాల, జూలై 2 :**శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో నాటు సారాయి తయారు చేస్తున్నారని సమాచారం మేరకు పోలీస్ ఎక్సైజ్ అధికారులు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి కోగిల లత (39) భర్త శంకర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం తాసిల్దార్ శాయంపేట ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో పి. తాతాజీ సిఐ, ఎస్. లక్ష్మణ చారి, హెచ్ సి పి.రవీందర్, కానిస్టేబుల్ ఎ. అఖిలకుమార్, కానిస్టేబుల్ బి. దిలీప్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు



















**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై2:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం మొదటి కార్యక్రమం జాతీయ వైద్యుల దినోత్సవన్ని పురస్కరించుకొని నూతన కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ ప్రాంత వైద్యులు డా.రాంనర్సయ్య,డా.సిహెచ్.దిలీప్ కుమార్,డా.గటిక రంజిత్ కుమార్,డా.సునీల్ కుమార్ నమమమ,డా. పి. నాగ కార్తీక్, డా.గద్దం చంద్ర కిరణ్,డా.సిహెచ్ సురేష్ కుమార్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ కంధకట్ల సోమశేఖర్,అధ్యక్షులు లయన్ పద్మం యాదగిరి,ప్రధాన కార్యదర్శి లయన్ చిలుకమారి రామచంద్రయ్య, కోశాధికారి లయన్ తల్లాడ హీరాధర్, ఉపాధ్యక్షులు లయన్ బుదారపు శ్రీనివాస్,లయన్ రేగురి శ్రీధర్,క్లబ్ సభ్యులు లయన్ చిలకమరి భాస్కర్,లయన్ పుప్పాల రవీందర్,లయన్ కూరపాటి శ్రీనాథ్,లయన్ కొండ్లె ఉమేష్,లయన్ బిజ్జల సోమన్న,లయన్ పారిపల్లి శ్రావణ్ కుమార్,లయన్ ఎనగందుల మురళి,లయన్ సోమన్న,లయన్ కోట సతీష్లు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, టీజీఎస్ఆర్టీసీతో సమావేశం




**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా, జులై 2:** తెలంగాణలో డిసెంబర్ 3 వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ 9న ఎన్నికల్లో చెప్పిన విధంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశాం.బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది 100 శాతం అక్యూపెన్సి దాటింది.కొత్త బస్సుల కొనుగోలు పై ప్రజా ప్రతినిధుల నుండి డిమాండ్స్ పెరుగుతున్న నేపథ్యంలోనిన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆర్టీసి నీ మరింత ప్రజల ముందుకు తీసుకుపోవాలని నిర్ణయం తీసుకున్నారు.ఆర్టీసిలో డ్రైవర్లు, శ్రామిక్,మెకానిక్ ఇలా 3035 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , మంత్రులందరికి శాఖ పక్షాన ధన్యవాదాలు చెబుతున్న 2014 తరువాత మొదటిసారి ఆర్టీసి లో రిక్రూట్మెంట్ ఇప్పుడే జరుగుతుంది.ఇప్పటికే కారుణ్య నియామకాల కింద ఆర్టీసి లో పనిచేస్తూ మరణించిన వారి పిల్లలకు 1000కి పైగా ఉద్యోగాలు ఇచ్చాం.ఇప్పటికే భారీగా కొత్త బస్సులు కొనుగోలు చేశాం.నూతనంగా మరో 2 వేలకు పైగా బస్సులు కొనుగోలు చేస్తున్నాం.33 జిల్లా కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి ఏసీ బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నాం..ప్రతి మండల కేంద్రం నుండి కూడా రాజధాని కి బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నాం.అన్ని గ్రామాలకు బస్సుల కనెక్టివిటీ చేయాలని భావిస్తున్నాం..ప్రజల సహకారం వల్లే ఇవన్నీ సాధ్యమవుతాయి.ఉద్యోగుల శ్రమ ప్రభుత్వ సహకారంతో సంస్థ ముందుకు పోతుంది.మహిళల రాయితీ ప్రభుత్వం చెల్లించడం వల్ల ఆర్టీసి నష్టాల నుండి బయట పడుతుంది ఆపరేషన్ లాస్ లేదు.గతంలో తీసుకున్న బకాయిలు , పిఎఫ్, కోఆపరేటివ్ సెస్ ,బ్యాంకు అప్పులు తీర్చడానికి పనిచేస్తున్నాము.2013 లో ఉన్న పెండింగ్ ఏరియంట్స్ 280 కోట్లు పెండింగ్ బకాయిలు పూర్తి చేస్తున్నాం..ఇప్పటికే 80 కోట్లు పూర్తి చేశాం..200 కోట్లు ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆలస్యమైనా ప్రతి కార్మికుడికి చెల్లిస్తాం.21 శాతం పీఆర్సీ అమలు చేశాం.ఆర్టీసి తార్నాక హాస్పిటల్ ను సూపర్ స్పెషాలిటీ గా మరుస్తున్నం గుండె సంబంధిత వ్యాధుల చికిత్స తో పాటు అధునాతన చికిత్స అందిస్తున్నాం.దేశంలోనే ఆర్టీసి అగ్రగామి గా చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాం.చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురైన బస్ స్టాండ్ లను మరమత్తులు చేస్తున్నాం.ఉద్యోగ నియామకాలు కూడా జాబ్ క్యాలెండరు ద్వారా పారదర్శకంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఆర్టీసి 3030 ఉద్యోగాల భర్తీ జరుగుతుంది.ఉద్యోగాల భర్తీ కి తీసుకున్న నిర్ణయానికి ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు చెబుతూ మీడియా సమావేశంలో తెలుపారు.

# సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం

**- రైతులకు 2 లక్షల రుణ మాఫీను రెండు నెలల లోపు అందిస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**









**తొలి అక్షరం/డోర్నకల్, జూలై 2:** మంగళవారం రాష్ట్ర రెవెన్యు, గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డోర్నకల్ మండలం చాప్లా తండా గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పనులను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు డిజైన్నుమ్యాప్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు.ఈ ప్రాజెక్టు సందర్శన లో బాగంగా మీడియా తో ముచ్చటించారు. రాష్ట్ర రెవెన్యు, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూరైతులకు 2 లక్షల రుణ మాఫీ ను రెండు నెలల లోపు అందిస్తాం అన్నారు.ఈ ప్రభుత్వంలో విద్య కు పెద్ద పీట వేస్తున్నాం .పెద్దవాళ్ళకి వైద్యం చేసే కార్యక్రమాన్ని ఆరు గ్యారంటీ లలో బాగంగా పెదోళ్ళకి అండగా ఉంటాం అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోప్రభుత్వం వచ్చి 90 రోజులలో సుమారు 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామల మవుతుందన్నారు.సీతారామ ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు.అనంతరం తోడేళ్ళ గూడెం లోని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ పనులను పరిశీలించారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టకపోవడం వలన సాగునీటి సరఫరా జరిగే పరిస్తితి లేదన్నారు.ఆగస్టు వరకు ఖమ్మం జిల్లాలో రెండు మైనర్ ప్రాజెక్టు లకుగోదావరి నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నట్లుగా వివరించారు.ముఖ్యమంత్రి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావడానికి ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాకు నీరు అందించేందుకు ఈనాడు ప్రాజెక్ట్ను పూర్తి చేసే దిశలో కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మొదటి లిఫ్ట్ లో కూడా వెట్ రన్ నాలుగు రోజుల క్రితం ట్రయల్ వేయడం జరిగిందని, పాలేరు దాకా నీళ్ళు రావాలి అంటే మధ్యలో కొన్ని ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న టెండర్ల ను యుద్ధప్రాతిపదికన ఫైనల్ చేయాలని అన్నారు.ఆగష్టు 15 లోపునాగార్జున సాగర్ ఆయకట్టులో సూమారు ఒక లక్షా యాభై అయిదు వేల ఎకరాలని, మీడియం ప్రాజెక్ట్ లైన వైరా,లంకా సాగర్ రెండు ప్రాజెక్ట్ పరిదిలో ఉన్న ఆయకట్టుతో పాటు మైనర్ ఇరిగేషన్ లో ఉన్న ఆయకట్టు చెరువులను కూడా లింక్ కెనాల్ ను అనుసంధానం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.దేవిడ్, మహబూబాబాద్ ఆర్డీవో ఎల్.అలివేలు, అదనపు ఎస్పీ తిరుపతి రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొనారు.



## బదిలీ అయిన టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలి

తొలి అక్షరం/పాపన్నపేట,జూలై2: ఎన్నో ఏళ్లుగా బదిలీలకై ఎదురుచూసి స్థాన చలనం పొందిన ఉపాధ్యాయులను రేషనలైజేషన్ పేరుతో రిలీవ్ చేయకపోవడం విడ్డూరమని వారందరినీ వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టియు టిఎస్ మెదక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పరికి దుర్గరాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..సుమారు 10 నుంచి 14 ఏళ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తూ బదిలీల కోసం ఎదురుచూసిన ఉపాధ్యాయులు ఎస్జిటి సాధారణ బదిలీల్లో భాగంగా జూన్ 30న స్థాన చలనం అయ్యారని,రేషనలైజేషన్ పేరిట సదరు టీచర్లకు రిలీవ్ ఆర్డర్లు ఇవ్వకపోవడం విచారకరమని,ప్రభుత్వం స్పందించి వెంటనే రిలీవ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీలుగా ఉన్నచోట్ల విద్యా వాలంటీర్లను గాని లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి స్థానచలనం పొందిన ఉపాధ్యాయులకు మేలు చేయాలన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

**- చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**



తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూలై2:చందనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా చందనగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ....చందనగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత లోపించకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమీషనర్‌ను కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూలై2: శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డి ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేసారు. కార్పొరేటర్ తో పాటుగా మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కృష్ణ రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమీషనర్ తో చర్చించామని అన్నారు.అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించారని,త్వరతగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.



# అనుమానస్పదంగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**- ఐదు రోజులుగా కనిపించని వంగూరి మురళి - ఇంటి సమీప జామాలతోటలో శవమైన యువకుడు - సంఘటన స్థలాన్ని చేరుకొని కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

తొలి అక్షరం/బయ్యారం,జూలై2: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లక్ష్మీనరసింహాపురం గ్రామానికి చెందిన యువకుడు వంగూరి మురళి అనుమానస్పదంగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మురళి మరణం ఆ గ్రామాన్ని ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేసింది.మృతిని తల్లి వంగూరి ఎల్లమ్మ గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం లక్ష్మీ నరసింహపురం చెందిన వంగూరి మురళి వృత్తిరీత్యా పక్క గ్రామమైన ముత్యాలమ్మ గూడెంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. కుటుంబ కలహాలతో మనస్థాపానిగురై గత నెల 28 న సాయంత్రం ఇంట్లో నుండి వెళ్ళిపోయి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ఉన్న బంధువులకు సమాచారం అందించిన ఎటువంటి ఆచూకీ లభించలేదు.అయితే మంగళవారం తెల్లవారు జామున ఇంటి సమీపంలో గల జామాలతోటలో చెట్టు కొమ్మకు వేలాడుతూ కనిపించడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.దీంతో మృతిని తల్లి ఎల్లమ్మ, బంధువులు,గ్రామస్తులు మురళి చనిపోయేంత పిరికివాడు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మురళి మృతి పై బాధితులు పలు అనుమానాలను వ్యక్తం చేశారు.దీంతో విషయం తెలుసుకున్న



స్థానిక గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు.

# 4న ఖమ్మంలో జరుగు ప్రదర్శనను జయప్రదం చేయండి

**- కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై2: ఈ నెల 4న ఖమ్మం లో జరుగు ప్రదర్శన సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న,తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉదుగుల లింగన్న పిలుపు నిచ్చారు.మంగళవారం నెల్లికుదురు మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో దొరలను భూస్వాములను గడగడలాడించి ప్రజల కోసం ప్రతిఘటన పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో జూలై 4న జరుగు వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.అనంతర జరిగిన సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాటి తెలంగాణ రైతన్న సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో పెట్రేగిపోతున్న పాసిజాన్ని వ్యతిరేకంగా హిందూ మతోన్మాదాన్ని వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.దేశంలో నేటికీ భూమి సమస్య తీవ్రంగా కొనసాగుతుందని పాలకులు కొన్ని చట్టాలు



తెచ్చిన పరిష్కారం కావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.పైగా 1990వ దశకం లో పీవీ నరసింహారావు ప్రభుత్వం ముందుకు తెచ్చిన ప్రపంచీకరణ సరళీకరణ విధానాలు భూ సమస్యను మరీ ఇంత జటిలం చేశాయని కేంద్రంలో బీజేపీ పాలకులు రాష్ట్రంలో వివిధ పాలకవర్గ పార్టీలు భూమిలేని నిరుపేదలకు చారడు భూమి ఇచ్చిన దఖాలలు లేవ్వాని కేవలం రికార్డులకే పరిమితమైనవని దుయ్యబట్టారు.ఇంటి స్థలం లేక ఆరడుగుల జాగ కూడా లేని అభాగ్యులు ఎందరో ఉన్నారని ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన పెద వాని సొంతింటి కల కలాలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక రాజకీయ సామాజిక సమస్యలకు మూలమైన భూమి సమస్య పరిష్కారం కొరకు మూలమైన భూమి సమస్య పరిష్కారం కొరకు తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారసత్వంతో పురోగమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగలి శీను,పల్లె రమేష్,బుద్ధ సత్తయ్య,బద్దె మల్లయ్య,ఎస్కే బాబా, శ్రీరామవీరయ్య, మూరగుండ్ల ఎల్లయ్య,శ్రీరామ వెంకన్న,ఎస్కే పాషా, ఎస్కే రహీం,తుప్పరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం నాయకులు**

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై2: బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తొర్రూర్ లో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ మాట్లాడుతూ..నీళ్ళు,నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం అని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో



నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని అన్నారు.ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున,నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం తొర్రూర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,బీజేపీ బీజేవైఎం నాయకులు సిహెచ్.విజయ్ కుమార్, పప్పుశెట్టి సంతోష్,శీలం శ్రీనాథ్,నడిగడ్డ సందీప్, కుమ్మరికుంట్ల శివ,మచ్చ ఉదయ్,నాగేష్ నాయక్, కె.రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో కూరగాయల సాగు చేస్తున్న రైతులకు అవగాహన కార్యక్రమం

**- ఉద్యాన అధికారి రాకేష్**

తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై2: ఉద్యాన శాఖ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వివిధ పథకాలకు రాయితీలు ఇవ్వడం జరుగుతుంది. ఉద్యాన అధికారి సిహెచ్ రాకేష్ అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...మండలంలోని జయపురం, భోజన్న పేట గ్రామాలలో ఉన్న కూరగాయలు చేస్తున్న రైతుల అవగాహన రైతులకు కల్పించారు.పండ్ల తోటలైనటువంటి మామిడి జామ బొప్పాయి అరటి డ్రాగన్ ఫ్రూట్ మొదలైనటువంటి పంటల సాగుకు ఉద్యాన శాఖ ద్వారా 30 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుంది.మిరప కూరగాయల సాగుకు ఉపయోగించే మల్చింగ్ పేపర్ కు 50శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.పండ్ల తోటలకు మరియు ఆయిల్ పామ్ కు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా నీటి కుంటల నిర్మాణానికి 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుంది.ఈ ఆర్థిక సంవత్సరానికి బిందు సేద్యం మరియు తుంబర సేద్యానికి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ చిన్న సన్నగా రైతులకు 90 శాతం రాయితీ ఇతరులకు 80 శాతం రాయితీపై అన్ని పంటలకు ఇవ్వడానికి అవకాశం ఉంది కావున రైతులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు.ఈ సంవత్సరం జిల్లాకు




4000 ఎకరాలకు ఆయిల్ ఫామ్ సాగుకు లక్ష్యంగా ఇవ్వడం జరిగింది దీనికిగాను మొక్కలకు మరియు ఎకరానికి 4200 రూపాయలు ప్రతి సంవత్సరం నాలుగు సంవత్సరాల వరకు రాయితీగా ఇవ్వడం జరుగుతుంది దీనితోపాటు బిందు సేద్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఉత్సాహం ఉన్నటువంటి రైతులు దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్.ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో సంబంధిత ఉద్యాన అధికారికి లేదా వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయగలరు రైతులకు ఆయన సూచించారు.

# ఎంఏ నగర్ బస్తీ వాసులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది

**- కంటెస్టెంట్ ఎమ్మెల్యే పార్టీ కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూలై2:** ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ఉంటున్న పేద ప్రజల ఇళ్ళకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని బిజెపి పార్టీ శేరిలింగంపల్లి కొంతసేపు ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. హెచ్ఎండిఏ అధికారులు ఇస్తున్న నోటీసులను ఉపసహరించుకోవాలని అన్నారు. మంగళవారం ఎం ఏ నగర్ బస్తీ వాసులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్, కన్వీనర్ రాఘవేంద్రరావు ,సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్ ఆద్వర్యంలో నోటీసులు అందిన కుటుంబాలను ఈ ప్రభుత్వ అనాలోచన చర్య వలన ఇల్లు కూలిపోయి నిస్సాహస్థితిలో ఉన్న పేద ప్రజలను పరామర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ....మియాపూర్ ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ముజఫర్ అహ్మద్ నగర్లో ఉంటున్న పెద ప్రజల ఇళ్ళకు గత నెల 27 నుండి హెచ్ఎండిఏ అధికారులు కాళి చెయ్యాలని నోటీసులు అందించి భయభ్రాంతులకు గురి చేస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొందరి రాజకీయ ప్రయోజనాల వల్ల సర్వే నెంబర్ 100-101 ఎక్కడినుండి వచ్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూసిన వ్యక్తులపై ఈ చర్యకు ప్రేరేపించిన వ్యక్తులపై కఠిన చర్యతీసుకోవాలని తెలుపుతూ వారు చేసినటువంటి ఈ దుశ్చర్యకు ఈ అమాయక బస్తీ వాసులకు శాపంగా మారిందని అన్నారు. ఏది ఏమైనా యం ఏ నగర్ బస్తీ వాసుల ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా భారతీయ జనతా పార్టీ తరపున న్యాయ పోరాటం చేసి హెచ్ఎండిఏ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అవసరమైతే హైకోర్టు సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయ పోరాటం చేసి మీకు న్యాయం జరిగే విధంగా ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్ద భూభకాసురులను వదిలి పేదవాళ్లకు నోటీసులు ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురుంచేయడం సరైన పద్ధతి కాదని, ఇదేనా ప్రజల పాలన అంటే అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు మాన్యం,రవికాంత్, లారీ శీను,గౌతమ్, ప్రవీణ్,ప్రకాష్, వినోద్, అయ్యన్న, నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్,రాజేష్ గౌడ్,గణేష్ ముదిరాజ్,శివారెడ్డి,రాము,పవన్యాదవ్,పాపయ్యలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవా తరుణికి అవార్డుల పంట







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై2:** అవార్డ్స్ నైట్ కార్యక్రమం వరంగల్ ఓపెన్ మైండ్స్ బిర్లా స్కూల్లో జరిగింది. 2023-24 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి అందించిన సేవలను గుర్తించి డిస్టిక్ 320ఎఫ్ గవర్నర్ అవార్డులను ప్రధానం చేశారు. ఇందులో డిస్ట్రిక్ట్ ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు,ఫస్ట్ బెస్ట్ క్లబ్,ఫస్ట్ బెస్ట్ క్లబ్ బ్యానర్,ఫస్ట్ బెస్ట్ ఇన్ క్లబ్ ఎన్విరాన్మెంటల్ ప్రోగ్రామ్స్,ఫస్ట్ బెస్ట్ మజ్జిగ వితరణ, ఫస్ట్ బెస్ట్ ఇన్ యూత్,హంగర్ రిలీఫ్ బెస్ట్ సర్వర్ క్లబ్, సెకండ్ బెస్ట్ బతుకమ్మ,హంగర్ రిలీఫ్ బెస్ట్ సర్వీస్ డోనర్,సెకండ్ బెస్ట్ ఇన్ న్యూ వాయిస్,సెకండ్ బెస్ట్ డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్స్ అవార్డ్స్ అధ్యక్షులు వజినపల్లి శైలజ అందుకున్నారు. అదేవిధంగా క్లబ్ సెక్రటరీ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి బెస్ట్ సెక్రటరీ అవార్డు,హంగర్ రిలీఫ్ డోనర్,క్లబ్ ట్రెజరర్ సోమ రజిని హంగర్ రిలీఫ్ డోనర్ అవార్డు అందుకున్నారు. అదేవిధంగా బెస్ట్ రీజియన్ చైర్ పర్సన్ గా,డిస్టిక్ ఫస్ట్ బెస్ట్ మెంబర్షిప్ గ్రోత్ రీజియన్ అవార్డు డాక్టర్ వి శారద,అలాగే బెస్ట్ జోన్ చైర్పర్సన్ గా,డిస్టిక్ ఫస్ట్ బెస్ట్ మెంబర్షిప్ స్పాన్సర్ జోన్ అవార్డు డాక్టర్ ఎస్ నాగవాణి అందుకున్నారు. ప్రెసిడెంట్ శైలజ మాట్లాడుతూ...2023-24 సంవత్సరానికి గాను తను చేసిన సర్వీస్ ప్రోగ్రామ్స్ ని గుర్తించి అవార్డులు ప్రదానం చేసిన లయన్స్ డిస్టిక్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సంవత్సరానికి గాను సహకరించిన క్లబ్ సభ్యులు అందరికీ దాతలు అందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు

**- జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎస్సై - నిత్యం ప్రజల మధ్యలో ఉండే వ్యక్తి అకాల మరణం బాధాకరం**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై2:** అనునిత్యం ప్రజలకు,అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల వెలికి తీసే జర్నలిస్ట్ బోగోజు సురేషు అకాల మరణం చాలా బాధాకరమని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. గత 6 నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి మంగళవారం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బంది సైతం మరో రూ. 5వేల అందజేసి మేముసైతం అంటూ భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..నిత్యం వార్తలను వెలిక్కితీస్తూ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తూ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ముందుకు సాగే సురేష్ హఠాన్మరణం చెందడం విచారకరమన్నారు. సురేష్ మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని వారికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని తమ వంతుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వారికి ఎప్పుడూ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్,రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) జూలై2:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని 5వ వార్డ్ దుబ్బతండ 6వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో పలు సమస్యలు ఉన్నాయని అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ కు సమస్యలను తెలియపరిచారు. స్మశాన వాటిక, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, త్రాగునీరు సమస్యలు,అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్,అంబేద్కర్ విగ్రహం డెవలప్మెంట్,పింఛన్లు రాని వారికి పింఛన్లు ఇప్పివ్వడం,ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతుగదులు,మంచినీటి వసతి విద్యార్థులకు కల్పించాలని కోరారు. అంబేద్కర్ నగర్ కు ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని త్రాగడానికి నీరు లేక మిషన్ భగీరథ నీళు కలుస్తాం కావడం వలన ఎవరు తాగలేకపోతున్నారని అందుకుగాను ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ....విషయాలను ఎమ్మెల్యే తో ఇంచార్జితో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ధరావత్ సోమన్న,ధరావత్ దేవేందర్, బుక్య తారా సింగ్,మంగళపల్లి యాకయ్య,ఆర్ఎంపి, మంగళపల్లి రిటైర్డ్ సిఐ రామస్వామి,మాజీ వార్డు నెంబర్లు మంగళ పెల్లి రమేష్, స్వామి,కృష్ణమూర్తి, మంగళపల్లి ప్రతాప్,వేర్పుల మహేష్, మంగళపల్లి దొడ్డికాడ శ్రీనివాస్,కొత్తల యాకయ్య,బానోత్ ప్రవీణ్ త్యాగరాజు, చంద్రయ్య,వెంకన్న,కుంట కొమ్ము యాకయ్య, సతీష్,గణేష్, యాకయ్య,అశోక్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులపై తీవ్రమైన లైంగిక నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై జగదీష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై2:** చిన్నారులపై తీవ్రమైన లైంగిక నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై జగదీష్ హెచ్చరించారు. ఈ సంద్భంగా ఆయన తొలి అక్షరం తెలుగు దినపత్రిక రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ తో మాట్లాడుతూ..తొర్రూర్ మండల కేంద్రానికి చెందిన 13 సంవత్సరాల బాలికను తొర్రూర్ వాటర్ ప్లాంట్ లో పనిచేసే ఇనుగుర్తి గ్రామానికి చెందిన వ్యక్తి సదర్ బాలికను ప్రేమ పేరుతో బెదిరించి రూమ్ కు తీసుకెళ్లి అత్యాచారం చేసిన ఘటనలో బాలిక బాబాయ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తొర్రూర్ ఎస్సై జగదీష్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వైద్యులకు సన్మానం



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూలై2:** అంతర్జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పలువురు వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వైద్య కేంద్రంలో శాలువా తో పాటు బోకే అందచేసి వైద్య వృత్తిలో చేసిన సేవలను లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ నందికంది కరుణాకర్ గౌడ్ కొనియాడారు. వైద్య రంగంలో సేవలు అందచేస్తున్న వైద్యులను సన్మానించుకోవడం ఆదృష్టంగా భావిస్తున్నట్లు లయన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ జోన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్,లయన్స్ క్సభ్ ఆఫ్ శేరిలింగంపల్లి అధ్యక్షుడు ప్రసాద్,కార్యదర్శి,లక్ష్మీనారాయణ గౌడ్,ట్రెజరర్ గండి చెర్ల జనర్దన్ రెడ్డి,అశోక్ గౌడ్,స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయిన రోజుకు విజయవంతంగా సంవత్సరం పూర్తి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై2:** ఎన్నో సంవత్సరాలుగా దొరల పాలనలో నలుగుతున్న పాలకుర్తి నియోజకవర్గానికి విముక్తి కలిగించడం కోసం హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఒక వీర నారి రాణి రుద్రమ దేవిలా,ఝాన్సి రాణిలా,చాకలి ఐలమ్మలా అమెరికా నుండి పోరాటాల పురిటి గడ్డ పాలకుర్తి గడ్డ మీద అడుగు పెట్టారు. నాడు మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన కూడా నాటి ప్రభుత్వాలు పౌరసత్వం రాకుండా చేసిన ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా కోడలు యశస్విని రెడ్డి రూపంలో వారసత్వాన్ని తీసుకొచ్చి పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆశీస్సులతో నేడు పాలకుర్తి గడ్డ మీద కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ సృష్టిలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం మీ త్యాగం మరువబోమని ఈ పాలకుర్తి నియోజకవర్గం తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ ఎందరో త్యాగదనుల ఉనికిని పునికి పుచ్చుకున్నటువంటి ఈ గడ్డ చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయేలా చేసినటువంటి యశస్విని ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికిన పాలకుర్తి నియోజకవర్గ,తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచే దిశగా అవసరమైన చర్యలు

**• స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**తొలి అక్షరం/మంథని,జూలై 02:** మంథని పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంథని పట్టణంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు, నర్సరీ, పట్టణంలోని అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. అనంతరం మంథని పురపాలక శాఖ కార్యాలయంలో పట్టణ పారిశుద్ధ్య , అభివృద్ధి, గ్రీనరీ పనులపై మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. చెత్త తరలింపు రెగ్యులర్ గా జరగాలని, పారిశుధ్య ఇన్స్పెక్టర్ రెగ్యులర్ గా వార్డులను తనిఖీ చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో అవేన్యూ ప్లాంటేషన్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ప్రస్తుత సీజన్ లో మొక్కలు పట్టణంలో నాటేందుకు అవసరమైన గుంతల తవ్వకం పూర్తి చేయాలని అన్నారు. అంతకుముందు మంథని పట్టణంలో మార్కెట్ యార్డ్, నూతన పురపాలక కార్యాలయం, సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, మునిసిపల్ వైస్ చైర్మన్ బానయ్య, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, వార్డ్ మెంబర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జింబాబ్వే టూర్‌కు అయ్యర్‌ను కావాలనే ఎంపిక చేయలేదా..?

జింబాబ్వేతో జరిగే సిరీస్ కోసం బీసీసీఐ టీమ్ ఇండియాలో కొన్ని మార్పులు చేసింది. ప్రతికూల వాతావరణం కారణంగా టీమిండియా ప్రస్తుతం బార్బడోస్‌లో చిక్కుకుపోయింది.దీంతో ఈ టూర్‌కు ఎంపికైన ఆటగాళ్లు ఇంకా జట్టులో చేరలేకపోయారు. వీరి స్థానంలో జితేష్ శర్మ, సాయి సుదర్శన్, హర్షిత్ రానాలను బోర్డు ఎంపిక చేసింది. దీని తర్వాత శ్రేయాస్ అయ్యర్ఎక్కడ అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది.ఫిట్‌నెస్‌పై ప్రశ్నలు సంధించారువెన్నునొప్పి కారణంగా శ్రేయాస్ అయ్యర్ ఆస్ట్రేలియాతో సిరీస్ మొత్తం ఆడలేకపోయాడు. పూర్తిగా ఫిట్‌గా ఉండడంతో రంజీ మ్యాచ్‌లో ఫిట్‌నెస్ పూర్తి చేయాల్సి ఉండగా.. రంజీల్లో మాత్రం ఆడుతూ కనిపించలేదు. ఆ తర్వాత బీసీసీఐ అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అప్పటి నుంచి టీమ్ ఇండియాలో స్థానం సంపాదించాలని అయ్యర్ తహతహలాడుతున్నాడు.ఐపీఎల్‌లో బలమైన ప్రదర్శనశ్రేయాస్ అయ్యర్ ప్రదర్శన గురించి మాట్లాడుకుంటే.. అతను 14 మ్యాచ్‌లలో 39.00 సగటుతో 351 పరుగులు చేశాడు. ఈ ఐపీఎల్‌లో అతని స్ట్రైక్ రేట్ కూడా 146.86. అయ్యర్ కెప్టెన్సీలో కేకేఆర్ మూడోసారి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో జింబాబ్వే పర్యటనకు అతడిని జట్టులోకి తీసుకుంటారని అంతా భావించారు. కానీ అలా జరగలేదు.**ప్రపంచకప్‌లో కూడా అద్భుత ప్రదర్శన...**

గతేడాది జరిగిన 50 ఓవర్ల ప్రపంచకప్‌లో అయ్యర్ అద్భుతమైన ప్రదర్శన చేశాడు. వన్డే ప్రపంచకప్‌లో అయ్యర్ బ్యాట్ నుండి 530 పరుగులు నమోదయ్యాయి. ఈ సమయంలో అతని సగటు 66.25. ప్రపంచకప్‌లో రెండు సెంచరీలు కూడా చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 113.24. విరాట్ కోహ్లి టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు టీమిండియా వెతుకుతోంది. శ్రేయాస్ అయ్యర్ కూడా విరాట్ పాత్ర పోషించగలడు.




## వైజాగ్ వారియర్స్ రెండో విజయం



**పిఎం పాలెం (విశాఖపట్నం) :** ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపిఎల్) సీజన్-3లో వైజాగ్ వారియర్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. మంగళవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్ 8వికెట్ల తేడాతో రాయల సీమ కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన వైజాగ్ వారియర్స్ బౌలింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన రాయల సీమ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 130 పరుగులు చేసింది. అనంతరం వైజాగ్ వారియర్స్ 14.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. అశ్విన్ హెబ్బర్ 46 బంతుల్లో 6 ఫోర్లు, సిక్సర్‌తో 56 పరుగులు చేశాడు. తర్వాత దిగిన కెప్టెన్ కె.శ్రీకర్ భరత్ 4 ఫోర్లు, 2 సిక్సులతో 33 బంతుల్లో 47 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మువ్వల యువన్ 6 బంతుల్లో 2 సిక్సర్లు ఒక ఫోర్‌తో 18 పరుగులు చేసి వైజాగ్ గెలుపులో కీలకపాత్ర పోషించారు.

## రేపటి నుంచి 'వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్' ప్రారంభం..




వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ జూలై 3 నుంచి ప్రారంభం కానుంది. ప్రపంచ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన లెజెండరీ క్రికెటర్లు ఈ టోర్నీ ఆడనున్నారు.లెజెండ్స్ లీగ్ రేపటి (జూలై 3) నుంచి జూలై 13 వరకు జరుగుతుంది. ఇంగ్లండ్, ఇండియా, వెస్టిండీస్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్,దక్షిణాఫ్రికాకు చెందిన లెజెండ్స్ జట్లు ఈ పోటీలో టైటిల్ కోసం పోటీపడనున్నాయి.ఇక భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ జూలై 6న ఎడ్జ్ బాస్టన్‌లో జరగనుంది. భారత జట్టుకు యువరాజ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, పాకిస్థాన్ జట్టుకు షాహిద్ అఫ్రిది నాయకత్వం వహించనున్నాడు. మ్యాచ్‌లు ప్రతిరోజూ మ్యాచ్ మధ్యాహ్నం 1 గంటలకు జరుగుతుంది. మరో మ్యాచ్ సాయంత్రం 5 గంటలకు జరగనుంది.ఈ లీగ్‌లో మొత్తం 10 రోజుల పాటు 18 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఒక్కో జట్టు మిగతా ఐదు జట్లతో రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఒకసారి ఆడుతుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్, నార్తాంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్ ఈ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. లీగ్ దశల్లో టాప్ 4 జట్లు జూలై 12న సెమీ ఫైనల్స్‌కు ఆడనున్నాయి. ఫైనల్ జూలై 13న జరుగుతుంది.

## డిఫెండింగ్ చాంపియన్‌కు షాక్.. ఫేవరెట్లు ముందంజ



టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ వింబుల్డన్‌లో సంచలనం నమోదైంది. డిఫెండింగ్ చాంపియన్ మార్కెటా ఒండ్రుసోవా తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది.టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన ఆమె అన్‌సీడెడ్ చేతిలో ఊహించని పరాజయంతో టోర్నీని ముగించింది.మంగళవారం సెంటర్ కోర్టులో జరిగిన మ్యాచ్‌లో జెస్సికా బౌజస్ మనెరియో ధాటికి ఒండ్రుసోవా తలొంచింది. తొలి గ్రాండ్‌స్లామ్ ఆడుతున్న జెస్సికా జోరు ముందు నిలవలేక వరు సెట్లలో కనీస పోటీ ఇవ్వలేక 4-6, 2-6తో ఓడిపోయింది. మ్యాచ్‌లో 28 అనవసర తప్పిదాలు చేసిన ఒండ్రూసోవాకు ఇది మర్చిపోలేని పరాభవమే.

## సూర్య క్యాచ్.. ఆశలు వదులుకున్న రోహిత్!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు సంబంధించిన ఓ వీడియో ఆలస్యంగా వెలుగు చూసింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో టీమిండియా 7 పరుగుల తేడాతో గెలిచి టైటిల్‌ను ముద్దాడింది. అయితే ఈ మ్యాచ్ చివర్లో బౌండరీ లైన్‌పై సూర్యకుమార్ యాదవ్ అందుకున్న క్యాచ్ ఆటను మలుపు తిప్పిన విషయం తెలిసిందే.ఈ క్యాచ్ ఈ టోర్నీకే హైలైట్‌గా నిలిచింది. క్రికెట్ చరిత్రలోనే ఓ గొప్ప క్యాచ్‌గా నిలిచిపోయింది. సూర్య అందుకున్న ఈ క్యాచ్ ఎంత పాపులర్ అయ్యిందో అంతే వివాదాస్పదమైంది కూడా. సౌతాఫ్రికా విజయానికి 6 బంతుల్లో 15 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో సూర్య స్టన్నింగ్ క్యాచ్‌తో ఆ జట్టు పతనాన్ని శాసించాడు. హార్దిక్ పాండ్యా వేసిన ఆఖరి ఓవర్‌లో ఫుల్‌టాస్‌గా వేసిన తొలి బంతిని డేవిడ్ మిల్లర్ లాంగాఫ్ దిశగా భారీ షాట్ ఆడాడు.దాదాపు సిక్సర్‌గా దూసుకెళ్లిన ఈ బంతిని సూర్య బౌండరీ లైన్‌పై చాకచక్యంగా అందుకున్నాడు. ముందుగా సిక్సర్‌ను అడ్డుకొన్న సూర్య.. తర్వాత సమన్వయం కోల్పోవడంతో బంతిని గాల్లోకి విసిరేసాడు. బౌండరీ రోప్ దాటి, మళ్లీ మైదానంలోకి వచ్చి బంతిని అందుకొని క్యాచ్ పూర్తి చేశాడు.ఈ క్యాచ్ అందుకోవడంలో సూర్య ఏ మాత్రం తప్పిదం చేసినా టీమిండియా ఓటమిపాలయ్యేది. అయితే ఈ క్యాచ్ అందుకునే క్రమంలో సూర్య బౌండరీ లైన్ తాకడని, బౌండరీ లైన్‌ను వెనక్కు జరిపారని కొందరు నెటిజన్లు వివాదాస్పదం చేసే ప్రయత్నం చేశారు. కానీ అవన్నీ అసత్య ఆరోపణలనే విషయం స్పష్టమైంది.తాజాగా సూర్యకుమార్ యాదవ్ క్యాచ్ పట్టే సమయంలో రోహిత్ శర్మ ఇచ్చిన రియాక్షన్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఈ క్యాచ్‌ను దాదాపు సిక్సర్‌గా భావించిన రోహిత్ శర్మ మ్యాచ్‌పై ఆశలు వదులుకున్నాడు. కానీ సూర్య స్టన్నింగ్ క్యాచ్‌తో ఒక్కసారిగా ఆశ్చర్యపోయాడు. మ్యాచ్‌కు హాజరైన ఓ అభిమాని తన మొబైల్‌లో రోహిత్ రియాక్షన్‌ను రికార్డ్ చేశాడు.

# టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్.. భారత్ వస్తున్న ప్లేయర్స్..!



టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత టీమిండియా బార్బడోస్‌లో చిక్కుకుంది. బెరిల్ తుఫాను కారణంగా భారత జట్టు ఇక్కడి హోటల్‌కే పరిమితం కావాల్సి వచ్చింది.అందుకే టీమ్ ఇండియా ఇంకా భారత్ చేరుకోలేకపోయింది. భారత జట్టు ఆటగాళ్లు గత రెండు రోజులుగా బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో చిక్కుకుపోయారు. జూన్ 29న టీమ్ ఇండియా వరల్డ్ కప్ గెలిచింది. మరుసటి రోజు జూన్ 30న టీమిండియా అక్కడి నుండి బయలుదేరాల్సి ఉంది. కానీ ప్రతికూల వాతావరణం కారణంగా అది జరగలేదు. భారత ఆటగాళ్లు స్వదేశానికి తిరిగి రావడంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఆటగాళ్లకు శుభవార్త అందింది.మంగళవారం రాత్రి బయలుదేరుతారు.క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. టీమ్ ఇండియా మంగళవారం రాత్రి కరేబియన్ ద్వీపం నుండి బయలుదేరుతుంది. భారత జట్టు నేరుగా ఢిల్లీకి రానున్నట్లు సమాచారం. అక్కడ ప్రధాని నరేంద్ర మోదీని కలవనున్నారు. బార్బడోస్ గ్రాంట్లీ ఆడమ్స్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రస్తుతం మూసివేశారు. దీంతో త్వరలో విమాన సర్వీసులు ప్రారంభం కావడం లేదు.కర్ఫ్యూ లాంటి వాతావరణంబోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) ద్వారా చార్టర్ ఫ్లైట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు నివేదికలో వెల్లడైంది. అయితే విమానాశ్రయం మూసివేయడం వల్ల ప్రస్తుతానికి సమస్యలు ఎదురవుతున్నాయి. బెరిల్ హరికేన్ కారణంగా ద్వీపం అంతటా కర్ఫ్యూ లాంటి పరిస్థితి నెలకొంది. ఆటగాళ్లు హోటల్‌లోనే ఉండాల్సి వచ్చింది.బ్రిడ్జ్‌టౌన్‌లోని హిల్టన్ హోటల్‌లో టీమిండియా ఆటగాళ్లు బస చేస్తున్నారు. విశేషమేమిటంటే ఇది సముద్రానికి చాలా దగ్గరగా ఉంటుంది. అంతకుముందు సూర్యకుమార్ యాదవ్ తుఫాను రాక గురించి ఇన్‌స్టాలో కథనం పంచుకున్నారు. ఇందులో బలమైన గాలులు వీచినట్లు కనిపించాయి. కానీ ఇప్పుడు ప్రమాదం దాటిపోయింది. దేశప్రజలు తమ బృందానికి స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారు.దక్షిణాఫ్రికా ఆటగాళ్లు వెళ్లిపోయారుతుఫాను బెరిల్ దీవిని దాటిందని చెబుతున్నారు. దీంతో విమానాశ్రయంపై ఎలాంటి ప్రభావం ఉండదని సమాచారం. సమాచారం మేరకు దక్షిణాఫ్రికా జట్టు ఆటగాళ్లు అప్పటికే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఓట్నియల్ బార్ట్‌మన్, లుంగి ఎన్‌గిడి, కేశవ్ మహారాజ్ ఫైనల్ తర్వాత ఇంటికి తిరిగి వెళ్లారు. జట్టులోని ఇతర ఆటగాళ్లు మేజర్ లీగ్ క్రికెట్ లేదా లంక ప్రీమియర్ లీగ్ కోసం వెళ్లినట్లు తెలుస్తోంది.

## 'నేనింకా వీడ్కోలు పలకలేదు.. నా అత్యుత్తమ ఆట బాకీ ఉంది'

పొట్టి ప్రపంచ కప్ ఫైనల్లో ఓటమి దక్షిణాఫ్రికా ఆటగాళ్లను ఇంకా వెంటాడుతూనే ఉంది. ఓ దశలో గెలుపు వాకిట నిలిచిన సఫారీలు ఒత్తిడికి లోనయ్యి ట్రోఫీ కలకు అడుగు దూరంలో ఆగిపోయారు.దాంతో, గుండెపగిలినంత పనైందంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సమయంలోనే ఆ జట్టు హిట్టర్ డేవిడ్ మిల్లర్ టీ20లకు వీడ్కోలు పలికేశాడనే వార్తలు మీడియాలో వైరల్ అయ్యాయి. దాంతో, అలెర్ట్ అయిన మిల్లర్ తన రిటైర్మెంట్ గాసిప్స్‌పై క్లారిటీ ఇచ్చాడు.'మీడియా కథనాల్లో వస్తున్నట్టుగా నేను అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలుకలేదు. ప్రొటీస్ జట్టు తరఫున ఆడేందుకు అందుబాటులోనే ఉన్నాను. నా అత్యుత్తమ ఆట ఇంకా రావాల్సి ఉంది' అని మిల్లర్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రాసుకొచ్చాడు. ఆ పోస్ట్‌తో తనపై వస్తున్న తప్పుడు వార్తలకు ఈ చిచ్చురపిడుగు చెక్ పెట్టేశాడు. భారత జట్టు చేతిలో ఓడిన తర్వాత ఈ పరాజయాన్ని మర్చిపోలేకపోతున్నా. ఇది చాలా కష్టమైన విషయమని మిల్లర్ వ్యాఖ్యానించాడు.తొమ్మిదో సీజన్‌లో మర్క్‌రమ్ సారథ్యంలోని దక్షిణాఫ్రికా అదరగొట్టింది. 'చోకర్స్' ముద్రను బద్దలు కొడుతూ సెమీస్‌కు దూసుకెళ్లి చరిత్ర సృష్టించింది. అయతే.. తొలి ఐసీసీ ట్రోఫీ కొట్టేస్తుందనుకుంటే మళ్లీ ఒత్తిడితో కుదేలైంది. కింగ్‌స్టన్ ఓవల్‌లో జూన్ 29న భారత బౌలర్ల ధాటికి దక్షిణాఫ్రికా 7 పరుగుల తేడాతో ఓడింది.



# వినూత్న కథతో విరాజి




ఇటీవల 'నింద' మూవీతో మంచి సక్సెస్ అందుకున్న హీరో వరుణ్ సందేశ్ కొత్త సినిమా 'విరాజి'తో మరోమారు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రాన్ని మహా మూవీస్తో కలిసి ఎమ్ 3 మీడియా బ్యానర్ పై మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో ఆద్యంత్ హర్ష దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 2న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఈ చిత్ర టైటిల్ అనౌన్స్ మెంట్ వేడుకని ప్రసాద్ ల్యాబ్స్లో ఘనంగా నిర్వహించారు. నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ, 'విరాజి' చాలా మంచి టైటిల్. వరుణ్ సందేశ్ ఇప్పటి వరకు ఎన్నో మంచి మూవీస్ చేశారు. ఆయనను కొత్త అవతారంలో చూపించే చిత్రమిది. మూవీ చాలా బాగా వచ్చింది' అని తెలిపారు. 'ఇది దర్శకుడిగా నా మొదటి సినిమా. త్వరలో రివీల్ చేసే మా మూవీ ఫస్ట్ లుక్ చూస్తే మీరు తప్పకుండా ఇంప్రెస్ అవుతారు. ఇది వరుణ్ సందేశ్కు టైలర్ మేడ్ మూవీ' అని దర్శకుడు ఆద్యంత్ హర్ష చెప్పారు. హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, 'ఈ కథని హర్ష చెబుతున్నప్పుడు ఫస్టాఫ్ పది నిమిషాల తర్వాత కథ ఇలా ఉంటుందేమో అని రెండు మూడు చోట్ల గెస్ చేశాను. సెకండాఫ్కు వచ్చేసరికి గూస్ బంప్స్ వచ్చాయి. కథ చాలా బాగుందని చెప్పాను. ఈ సినిమా తప్పకుండా చేయాలని ఫిక్స్ అయ్యా. మా డైరెక్టర్ హర్షకు ఇది మొదటి సినిమా కానీ ఆయన చేయబోయే చాలా సినిమాలకు ఇది మొదటి సినిమా. నా 17 ఏళ్ల కెరీర్లో చేయని ఒక డిఫరెంట్ మూవీ. అలాంటి మోస్ట్ క్రేజియెస్ట్ క్యారెక్టర్ ఇందులో చేశాను' అని అన్నారు.



# కుబేరలో సర్ప్రైజ్ చేస్తా..

శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సోషల్ డ్రామా 'కుబేర'. మోస్ట్ ఎవెయిటింగ్ పాన్-ఇండియన్ చిత్రాలలో ఇదొకటి. ఈ చిత్రం నుంచి రష్మిక మందన్న అఫీషియల్ ఫస్టుక్ గ్లింప్స్ ఇంటర్నెట్లో సంచలనం క్రియేట్ చేస్తూ మాగం ఓపస్ కోసం ఎగ్జైట్మెంట్ని మరింతగా పెంచింది. అఫీషియల్ లుక్ని ఈనెల 5న లాంచ్ చేస్తుండగా, మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లో రష్మిక క్యారెక్టర్ పింక్ కలర్ సూట్ ధరించి, ఆమె వెనుక సూట్కేస్ని లాగుతున్నట్లు ప్రెజెంట్ చేసింది. కొత్త పోస్టర్ని విడుదల చేయడంతో పూర్తి లుక్ని చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ధనుష్, నాగార్జున అక్కినేని ఫస్ట్ లుక్లు దేశవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనలు అందుకున్నాయి. ధనుష్, నాగార్జున అక్కినేని, రష్మిక మందన్న, జిమ్ సర్భ్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తున్న ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ పాన్-ఇండియా ఫిల్మ్ని తమిళం, తెలుగులో ఏకకాలంలో చిత్రీకరణ చేస్తున్నారు.

# నయా హర్రర్ థ్రిల్లర్ నిన్ను వదలను



లియుబా పామ్, కుష్బూ జైన్ ముఖ్య పాత్రల్లో యు వీ టి హాలీవుడ్ స్టూడియో (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్లు సంయుక్తంగా అశోక్ కుల్లర్ నిర్మాతగా, దేవేంద్ర నెగి సహ నిర్మాతగా షిరాజ్ మెహది దర్శకత్వంలో నిర్మిస్తున్న సినిమా 'నిన్ను వదలను'. గంగాధర్, వైజాగ్ షరీఫ్, వైజాగ్ రవితేజ, అజరు, అనంత్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గోవా, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగే ఈ సినిమా హర్రర్, సస్పెన్స్ థ్రిల్లర్గా ఉండనుంది. లియుబా పామ్ రష్యాలో పుట్టి పెరిగారు. ఆమె ఒక సింగర్, ప్రొడ్యూసర్ కూడా. రష్యాలో సేవ్ ద చిల్డ్రన్ అని ఒక డాక్యుమెంటరీ ఫిలింకి నిర్మాతగా, 'లవ్ ఓవర్ ఈవిల్' అనే టీవీ సిరీస్కి రైటర్, నిర్మాతగానూ వ్యవహరించారు. ఇప్పుడు స్ట్రయిట్ తెలుగులో ఈ హర్రర్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాతో మన ముందుకు వస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్ : ప్రవీణ్ కొమరి, ఎడిటర్ : కే.ప్రభు, డి ఐ : శ్రీ, కొరియోగ్రాఫర్ : సాయి రాజు, యాక్షన్ : షావులిన్ మల్లేష్, దర్శకుడు : షిరాజ్ మెహది.

# కల్కి తర్వాత ఏకంగా ఆరు భారీ సినిమాలు.. ఆశ్చర్యపరుస్తున్న రెబల్ స్టార్

ఈశ్వర్ సినిమాతో.. తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ప్రభాస్.. ఆ తర్వాత విడుదలైన వర్షం సినిమాతో మంచి విజయం అందుకున్నారు. ఇక రాజమౌళి దర్శకత్వంలో..వచ్చిన ఛత్రపతి సినిమా.. ప్రభాస్ కెరియర్ ని మార్చేసింది. ప్రభాస్ ని టాలీవుడ్ లో.. స్టార్ హీరోగా మార్చింది. అయితే మరోసారి రాజమౌళితో.. చేసిన బాహుబలి సినిమా.. ఏకంగా పాన్ ఇండియా రేంజ్ లో ప్రభాస్ గా స్టార్ హీరోగా నిలబెట్టింది. బాహుబలి సినిమా తరువాత ప్రపంచవ్యాప్తంగా ప్రభాస్ అంటే తెలియని వారు.. ఎవరు లేకుండా పోయారు. అంతటి క్రేజ్.. తెచ్చి పెట్టింది.. ఈ చిత్రం. ఇక అప్పటి నుంచి భారీ బడ్జెట్ చిత్రాలు.. చేస్తూ.. దూసుకుపోతున్నారు ఈ హీరో. ఇక ఈ మధ్య విడుదలైన కల్కి సినిమా ప్రభాస్ కెరియర్ లో.. మరో బ్లాక్ బస్టర్ ని నమోదు చేసేలా. ముందుకెళ్తోందిహ 500 కోట్ల బడ్జెట్ తో వచ్చిన ఈ చిత్రం.. ఏకంగా 1000 కోట్ల దిశకు పరుగులు తీస్తోంది. ఈ క్రమంలో ఈ సినిమా తరువాత ప్రభాస్ తదుపరి చిత్రాలపై.. మరింత ఆసక్తి నెలకొంది. కాగా ప్రభాస్ రాబోతున్న చిత్రాల గురించి.. ఒక వార్త వైరల్ అవుతూ ప్రస్తుతం అందరిని ఆశ్చర్యపరుస్తుంది. అదేమిటంటే ప్రభాస్ చేతిలో ఆల్మోస్ట్ అరడజను సినిమాలు ఉన్నాయి. కాగా అన్ని పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. ఈ మధ్యనే విడుదలైన ప్రభాస్ సలార్ సినిమా కూడా మంచి విజయం అందుకున్న.. సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రానికి సీక్వెల్ త్వరలోనే రాబోతోంది. మరోపక్క ప్రభాస్ మారుతీ దర్శకత్వంలో 'రాజాసాబ్' సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా షూట్ ఆల్రెడీ సగం అయిపోయిందని సమాచారం. త్వరలో రాజా సాబ్ షూట్ మొదలుపెట్టి ..రెండు నెలల్లో పూర్తి చేస్తారని తెలుస్తోంది. ఇక రాజా సాబ్ తర్వాత.. సీతారామం సినిమాతో.. బ్లాక్ బస్టర్ అందుకున్న హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ ఓ సినిమా చేయనున్నాడు. ఈ చిత్రానికి సంబంధించి.. ఆల్రెడీ సెట్ వర్క్ జరుగుతోంది. మూడు పాటలు కూడా రెడీ అయినట్టు ఇటీవల మ్యూజిక్ డైరెక్టర్ ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. ఇక



సెప్టెంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలవుతుందని సమాచారం. ఆ తర్వాత కల్కి కి కొనసాగింపుగా రాబోతున్న 'కల్కి 2' సినిమా షూట్ లో ప్రభాస్ జాయిన్ అవుతాడు. కల్కి 2 ఆల్రెడీ 60 శాతం షూట్ అయింది అని.. ఈమధ్య నిర్మాత తెలిపాడు. మిగిలిన షూటింగ్ వచ్చే సంవత్సరం చేయనున్నట్టు ఇటీవల నిర్మాత అశ్వినీదత్ తెలిపారు. కాగా వీటన్నిటితో పాటు ప్రభాస్ యానిమల్ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న సందీప్ రెడ్డి వంగ.. కాంబోలో 'స్పిరిట్' సినిమా అనౌన్స్ చేసారు. ఈ సినిమా ఇంకా ప్రీ ప్రొడక్షన్ లోనే ఉంది. వచ్చే సంవత్సరం షూట్ మొదలుపెడతారని ఇటీవల.. సందీప్ రెడ్డి వంగ తెలిపాడు. వీటన్నిటితో పాటు బాలీవుడ్ డైరెక్టర్ సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ప్రభాస్ తో సినిమా ఉందని గతంలో ప్రకటించారు. ఇలా ఏకంగా.. ఆరు పాన్ ఇండియా సినిమాలతో.. అందరి స్టార్ హీరోలని మించి బిజీగా ఉన్నాడు మన రెబల్ స్టార్ ప్రభాస్. ఏ పాన్ ఇండియా స్టార్ హీరో చేతిలో కూడా ఇన్ని సినిమాలు లేకపోవడం గమనార్హం.

# డ్రగ్స్ విషయంలో రేవంత్ రెడ్డి పిలుపు.. మోహన్ బాబు కీలక ప్రకటన

హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో టీజీ న్యాబ్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో వాహనాలను సీఎం ప్రారంభించారు. అనంతరం నార్కోటిక్ బ్యూరో ఫోటో ఎగ్జిబిషన్ ను వీక్షించారు. టిక్కెట్ల రేట్లు పెంచాలన్నా, ఈ క్రమంలో షూటింగ్లు చేయాలన్నా, టికెట్ రేట్లు పెంచాలన్నా సినిమా పరిశ్రమకు సీఎం రేవంత్ రెడ్డి ముందస్తు షరతు విధించారు. నటీనటులు డ్రగ్స్ దుర్వినియోగం, సైబర్ క్రైమ్పై వీడియోలు చేయించి విడుదల చేయాలని కోరారు. సినిమా ప్రారంభం కావడానికి ముందు, డ్రగ్స్ దుర్వినియోగం, సైబర్ క్రైమ్పై రెండు వీడియోలను థియేటర్లలో ప్రదర్శించాలని కూడా అయన సూచించారు. డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కార్యక్రమంలో భాగస్వామి అయిన మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని పేర్కొన్న ఆయన ప్రతీ సినిమా థియేటర్ లో సినిమాకు ముందు డ్రగ్స్ నియంత్రణ, సైబర్ క్రైమ్ కు సంబంధించి వీడియోలు ఉచితంగా ప్రదర్శించేలా చూడాలన్నారు. ఈ నిబంధనలకు సహకరించిన వారికి అనుమతి విషయంలో ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఈ క్రమంలో నటుడు మోహన్ బాబు స్పందించారు. అందరికీ నమస్కారం ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ డ్రగ్స్ మహమ్మారికి యువత బలి అవుతున్న విషయం గురించి మాట్లాడుతూ, చలనచిత్ర నటీనటులను 1, 2 నిమిషాల నిడివిలో వీడియో చేసి, ప్రభుత్వానికి పంపమన్నారు. ఇంతకుముందే ఇటువంటి వీడియోలు నేను కొన్ని చేసి వున్నాను. అయినా ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు నేను సందేశాత్మకమైన కొన్ని వీడియోలు చేసి ఉడతా భక్తిగా సమాజానికి సేవ చేసుకుంటానని తెలియజేస్తున్నాను అంటూ పేర్కొన్నారు.



# మరో ఓటీటీలోకి వస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా..



విశ్వక్?సేన్ హీరోగా నటించిన రూరల్ యాక్షన్ మూవీ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సక్సెస్ సాధించింది. ఈ సినిమా మే 31వ తేదీన థియేటర్లలో విడుదలైంది. రిలీజ్కు ముందు ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ట్రైలర్, ప్రమోషన్లతో బజ్ వచ్చింది. ఈ సినిమాకు రిలీజ్ తర్వాత మిక్స్డ్ టాక్ వచ్చింది. కానీ అంచనాలకు తగట్టే వసూళ్లు వచ్చాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రం ఇప్పటికే నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో నాలుగు భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇప్పుడు ఈ చిత్రం హిందీ వెర్షన్ కూడా రానుంది. అయితే, ఈ వెర్షన్ వేరే ఓటీటీ ప్లాట్?ఫామ్?లో అడుగుపెట్టనుంది.

**జియోసినిమాలో..** గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా హిందీ వెర్షన్ జియోసినిమా ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు రానుంది. జూలై 5వ తేదీన స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనుంది. ఈ విషయాన్ని జియో సినిమా అధికారికంగా వెల్లడించింది. జూలై 5 నుంచి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి హిందీ వెర్షన్?ను జియోసినిమా ప్రీమియమ్ యూజర్లకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు సోషల్ మీడియా వేదికగా నేడు (జూలై 2) ప్రకటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఫ్యామిలీ స్టార్ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళంలో అందుబాటులో ఉండగా.. హిందీ వెర్షన్ ఇటీవలే జూన్ 28వ తేదీన జియోసినిమాలో స్ట్రీమింగ్?కు వచ్చింది. ఇప్పుడు జూలై 5న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి హిందీ వెర్షన్?ను ఆ ఓటీటీ తీసుకొస్తోంది.

**నెట్ఫ్లిక్స్లో నాలుగు భాషల్లో..** గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా నెట్?ఫ్లిక్స్ ఓటీటీ ప్లాట్?ఫామ్?లో జూన్ 14వ తేదీనే స్ట్రీమింగ్?కు వచ్చింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లోనూ స్ట్రీమ్ అవుతోంది. మే 31వ తేదీన థియేటర్లలో రిలీజైన ఈ సినిమా రెండు వారాల్లోనే నెట్?ఫ్లిక్స్ ఓటీటీలోకి వచ్చి ఆశ్చర్యపరిచింది. ఈ మూవీకి ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వచ్చింది. హిందీ వెర్షన్ జియో సినిమాలో ఎలా పర్ఫార్మ్ చేస్తుందో చూడాలి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాకు కృష్ణ చైతన్య దర్శకత్వం వహించారు. ఈ మూవీలో లంకల రత్నాకర్ అనే యాక్షన్ రోల్ చేశారు విశ్వక్?సేన్. నేహా శెట్టి హీరోయిన్?గా నటించారు. అంజలి ఓ మెయిన్ రోల్ చేయగా.. నాజర్, సాయికుమార్, గోపరాజు రమణ, హైపర్ ఆది, పృథ్వీరాజ్, మధుసూధన్ కీలకపాత్రల్లో కనిపించారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని సితార ఎంటర్టైన్?మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ మూవీకి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. ఈ మూవీలో చుట్టంలా సూసి సాంగ్ చార్ట్ బస్టర్ అయింది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా దాదాపు రూ. 25కోట్ల గ్రాస్ కలెక్షన్లను రాబట్టింది. ఈ మూవీకి భారీ ఓపెనింగ్ దక్కింది. తొలి రోజు ఏకంగా సుమారు రూ. 8కోట్ల వసూళ్లు వచ్చాయి. అయితే, మిక్స్డ్ టాక్ రావటంతో ఆ తర్వాత కాస్త జోరు తగ్గింది. విశ్వక్?సేన్ తర్వాతి సినిమా 'మెకానిక్ రాకీ' అనే క్రేజీ టైటిల్?తో వస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఈ చిత్రానికి తేజ ముల్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మీనాక్షి చౌదరి హీరోయిన్?గా చేస్తున్నారు. ఈ మూవీకి జేక్స్ బెజోయ్ సంగీతం అందిస్తున్నారు.